మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :103 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 09-09-2024 పేజీలు :4 వెల : 2రూ



# అర్హులైనా జర్నలిస్టులందరికి న్యాయం చేస్తాం

**నమస్తే హైదరాబాద్ :** ఎప్పుడెప్పుడా అని ఏళ్లుగా ఎదురుస్తున్న వారి కల నిజమైంది. నిజాయితీతో సమాజం కోసం పని చేసే ఆ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాల పట్టాలు విడుదల చేసింది. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. 1100 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను ప్రభుత్వం విడుదల చేసింది. బషీర్‌బాద్‌లో 38 ఎకరాల భూమిపత్రాలను ప్రభుత్వం అందజేసింది. ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారిలో సీఎం రేవంత్ రెడ్డి పీఆర్ఓ అయోధ్య రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అయితే.. ఈ సొసైటీలోని జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు ఏళ్ల తరబడి కోర్టులో ఉండగా.. నేటికి వారి కల నెరవేరింది. అయితే.. ప్రస్తుతం ఆ సొసైటీలోని పలువురు జర్నలిస్టులు మరణించటం బాధాకరం. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రస్తుతమున్న మీడియాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం చాలా మీడియా సంస్థలు పుట్టుకొచ్చాయని.. అందులో రాజకీయ నేతలకు పనిచేసేవే ఎక్కువగా ఉన్నాయని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసలైన జర్నలిస్టులు వీళ్లే అని ఎలా గుర్తించాలో చెప్పాలంటూ.. కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులను ప్రశ్నించారు. చిన్న చిన్న యూట్యూబ్ ఛానళ్ల వాళ్లు కూడా తాము జర్నలిస్టులమంటూ వచ్చి ఇష్టారీతిన మాట్లాడుతుండటంతో.. జనాల నుంచి వస్తున్న స్పందనను.. జర్నలిస్టులందరి మీద దాడిలా మార్చేస్తున్నారని వివరించారు. జర్నలిస్టులమని చెప్పుకునే కొంతమంది రాజకీయ కార్యకర్తలు చేస్తున్న పనికి ఫలితంగా జనాలు చేస్తున్న దాడులను.. జర్నలిస్టులందరి మీద జరుగుతున్నట్టుగా భావించొద్దని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీలోకి గానీ.. మంత్రుల దగ్గరికి గానీ.. ఎలాంటి అర్హత ఉన్న వారిని పంపించాలన్న అంశంపై కొన్ని విధివిధానాలు రూపొందించి ఇస్తే.. దాన్ని కేబినెట్‌లో చర్చించి చట్టబద్ధత తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పలు విషయాలను ప్రస్తావించారు. జిల్లాలు, మండలాల్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని.. కానీ హైదరాబాద్‌లో ఉన్న మీడియా వాళ్లకే చాలా ఇబ్బందులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2016 అక్రిడేషన్ రూల్స్‌లో చాలా పొరపాట్లు దొర్లాయని అభిప్రాయపడ్డారు. అక్రిడేషన్ జారీకి భాషా, కులం, మతంతో సంబంధం ఉండకూడదన్నారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన పత్రికలను చూడాలన్నారు.

# తెలంగాణలో హీటెక్కిస్తున్న బురద రాజకీయం..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో వర్షాలు తగ్గాయి. వరద తగ్గింది. కానీ బురద రాజకీయం ఎడతెరిపిలేకుండా కొనసాగుతుంది. ఖమ్మం జిల్లాలో వరద బాధితులను ఆదుకునే విషయంలో అధికార-విపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాలు, వరదలతో బాధితులు సర్వం కోల్పోయారు. వరద వల్ల ఇళ్లలో చేరిన బురదను క్లీన్ చేసుకుంటున్నారు. ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువులు పనికిరాకుండా పోయాయి. పంటలు వరదలకు కొట్టుకుపోయాయి. ప్రభుత్వం ఆదుకుంటుందేమోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బాధితులను ఆదుకోవాల్సిన ప్రజాప్రతినిధులు వరదసాయంపై పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలోని వరద బాధిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. రాకాసితండాలో వరద బాధితులను పరామర్శించారు. బాధితులకు కేంద్రప్రభుత్వం అండగా ఉంటుందని అభయమిచ్చారు. పంట పొలాల్లో ఇసుక మేటను తొలగించి ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట 2లో

# హైడ్రా బుల్‌డోజర్ వచ్చేస్తోంది జాగ్రత్త..!



**నమస్తే హైదరాబాద్** హైడ్రా వచ్చేస్తోంది జాగ్రత్త..! చిన్నాపెద్దా అని తేడా లేకుండా ఎంతటి వారైనా వదలడంలేదు. చెరువుల, నాళాలు, కుంటలు వంటి వాటిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే వారి భరతం పడుతోంది. తాజాగా బౌరంపేట, బోరబండ, మాదాపూర్ తోపాటు పలు ప్రాంతాల్లో హైడ్రా అక్రమ కూల్చివేత పనులు చేపట్టింది. ముఖ్యంగా అయ్యప్ప సొసైటీలోని బోరబండ సున్నం చెరువును కబ్జా చేసి అక్కడ రెసిడెన్సీలు వ్యాపార సముదాయాలు షెడ్స్ వేసుకుని కొంతమంది జీవనం కొనసాగిస్తున్నారు. అయితే చెరువు కబ్జాకు గురైందంటూ కొంతమంది స్థానికులు హైడ్రాను సంప్రదించారు. ఆ తర్వాత బోరబండ సున్నం చెరువును పరిశీలించిన హైడ్రో కమిషనర్ రంగనాథ్ అక్కడ అక్రమించుకున్న వారికి నోటీసులను జారీ చేశారు. అయినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా కనీసం తిరిగి సమాధానం కూడా ఇవ్వకపోవడంతో రంగంలోకి దిగింది హైడ్రా. అక్రమ నిర్మాణాలను, భవనాలను కూల్చివేసింది హైడ్రా. 2లో

# జయభేరి కన్‌స్ట్రక్షన్స్‌కు హైడ్రా నోటీసులు.

## స్పందించిన మురళి మోహన్




**నమస్తే హైదరాబాద్ :** కన్‌స్ట్రక్షన్ రంగంలో టాప్ 10లో ఉండే సంస్థ జయభేరి. మాజీ ఎంపీ, నటుడు, నిర్మాత మురళీమోహన్‌కు చెందిన ఈ సంస్థ ఇప్పుడు వార్తల్లోకొచ్చింది. హైడ్రా తమకు నోటీసులు ఇచ్చిన మాట నిజమేనన్నారు మురళీమోహన్. ఐతే.. జయభేరి ఎక్కడా ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అధికారులు తమ సైట్‌కి వచ్చారని బఫర్‌జోన్‌లో 3 అడుగుల మేరకు రేకుల షెడ్ ఉన్నట్టు గుర్తించారని టీవీ9తో చెప్పారు. గచ్చిబౌలి రంగలాల్‌కుంట చెరువు బఫర్ జోన్‌లోకి ఈ షెడ్ వస్తుందని చెప్పారన్నారు. ఆ షెడ్ తామే తొలగించేస్తున్నామని మురళీమోహన్ చెప్పుకొచ్చారు. తాను 33 ఏళ్లుగా రియల్‌ఎస్టేట్ రంగంలో ఉన్నానని, ఏనాడూ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని అన్నారు. తమకు 15 రోజుల సమయం ఇచ్చినా.. మంగళవారం సాయంత్రంలోపు తాత్కాలిక షెడ్‌ను తొలగిస్తామని టీవీ9కి చెప్పారు. జయభేరి సంస్థకు హైడ్రా నోటీసులు ఇచ్చిందనే విషయం 2 రోజులుగా సంచలనం అయ్యింది. ఎంతో 2లో

# హైదరాబాద్‌లో స్థలాలు, ఇళ్లు కొంటున్నారా.?



**నమస్తే హైదరాబాద్ :** హైడ్రా కూల్చివేతలపై వివరణ ఇస్తూ కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న స్థలాలు, ఇళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని ఆయన తెలిపారు. కొనేముందు ఒకట్రెండు సార్లు డాక్యుమెంట్లు పరిశీలన చేయాలని సూచించారు. ఎలాంటి అనుమానాలున్నా వెంటనే %ఎవీణూ%ను సంప్రదించాలన్నారు. ప్రస్తుతం తాము ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణ దశలో ఉన్నవాటిని మాత్రం కూల్చివేస్తున్నామని.. ఆక్రమణలో ఉన్న ఏ ఇంటిని కూడా కూల్చబోమని ఆయన స్పష్టం చేశారు. దీంతో సామాన్యులకు కాస్త ఊరట లభించనుందని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. 2లో

# దేశ రక్షణకు వెళ్లి ఊపిరి వదిలిన తెలంగాణ బిడ్డ..



**నమస్తే హైదరాబాద్ :** దేశ రక్షణ కోసం గుజరాత్ వెళ్లిన తెలంగాణ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన బల్ల గంగా భవాని నాలుగు సంవత్సరాల క్రితం బార్డర్ సెక్యూరిటీ ఫోర్సులో జవాన్‌గా చేరింది. డ్యూటీలో చేరినప్పటి నుండి చురుక్కు ఉండే గంగా భవాని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించింది. కలివిడిగా ఉండే గంగా భవాని మృతితో ఆమె శోకసంద్రంలో మునిగిపోయింది. నార్త్ బెంగాల్లో విధులు నిర్వహించిన గంగాభవాని ఎనిమిది నెలల క్రితం గుజరాత్‌కు బదిలీపై వచ్చింది. ప్రస్తుతం గుజరాత్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్సులో జవాన్ గా విధులు నిర్వహిస్తోంది. ఇటీవల జరిగిన రాఖీ పండుగ కోసం ఇంటికి వచ్చిన గంగా భవాని సెప్టెంబర్ 1వ తేదీన విధులకు హాజరయ్యేందుకు తిరిగి వెళ్ళింది. గుజరాత్ 2లో

# హైదరాబాద్‌లో స్థలాలు, ఇళ్లు కొంటున్నారా.?

బోరబండ సున్నం చెరువు, మల్లంపేట్ కత్వ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు విరుచుకుపడ్డారు. ఇప్పటికే పదుల సంఖ్యలో భవనాలను నేలమట్టం చేశారు. మరోవైపు అక్రమాల కూల్చివేతలు జరుగుతుండగా%ౌ% పలుచోట్ల ఆందోళనలు మిన్నంటాయి. తమకు ఎలాంటి సమాచారం లేకుండా కూల్చేస్తున్నారంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు బాధితులు. ఆవేదన చెందుతున్నారు.

# హైడ్రా బుల్‌డోజర్ వచ్చేస్తోంది జాగ్రత్త..!

అయితే బోరబండ సున్నం చెరువు గతంలో మంచినీటి చెరువుగా ఉండేది. దాని పూర్తిస్థాయి విస్తీర్ణం 26 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవెల్ 15 ఎకరాల 20 కుంటలుగా ఉండేది. కానీ ఇప్పుడు కేవలం 5 ఎకరాలకు మాత్రమే పరిమితమైంది. అంటే సుమారు 10 ఎకరాలకు పైగా ఇక్కడ ఉన్న కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టారు. దీంతో ఆదివారం(సెప్టెంబర్ 8) తెల్లవారుజాము నుంచి హైట్రా రంగంలోకి దిగి. అక్రమ కట్టడాలను కూల్చివేసింది. మరోవైపు తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే భవనాలను కూల్చివేయడం సరికాదని బాధితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఈ విధంగా నగరంలోని ఆయా ప్రాంతాల్లో హైడ్రా ఝులు విదిలిస్తోంది.

# జయభేరి కన్‌స్ట్రక్షన్స్‌కు హైడ్రా నోటీసులు..
# స్పందించిన మురళి మోహన్

పేరున్న సంస్థ కూడా నిబంధనలు ఉల్లంఘించిందనే విషయం బయటకు రావడం.. నోటీసులు ఇచ్చిన విషయం తెలియడంతో అసలేం జరిగిందనే చర్చ మొదలైంది. గచ్చిబౌలి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో రంగలాల్‌కుంట చెరువు ఉంటుంది. ఆ చెరువు చుట్టూ ఆక్రమణలు తొలగించే యాక్షన్ ప్లాన్‌లో భాగంగా %ఖీు%, బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలు కూల్చివేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే జయభేరికి చెందిన నిర్మాణాలున్న చోట.. 3 అడుగుల మేర రేకుల షెడ్ పరిధి దాటి నిర్మించినట్టు గుర్తించారు. దాన్ని తొలగించేందుకు 15 రోజులు టైమిచ్చింది హైడ్రా.. లేదంటే తామే కూల్చేస్తామని జయభేరి సంస్థకు నోటీసులు పంపింది. రంగలాల్‌కుంట చెరువులో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ స్థానికుల నుంచి హైడ్రాకి ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో చెరువు ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఎలాంటి ఉల్లంఘనలు గుర్తించినా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పుడు జయభేరికి ఇచ్చిన నోటీసులపై మురళీ మోహన్ స్పందించారు. ఆ షెడ్‌ను తామే కూల్చేస్తున్నట్టు టీవీ9తో మాట్లాడి క్లారిటీ ఇచ్చారు.

# దేశ రక్షణకు వెళ్లి ఊపిరి వదిలిన తెలంగాణ బిడ్డ..

బోర్డర్‌లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో విశ్రాంతి కోసం శనివారం(సెప్టెంబర్ 7) రాత్రి గాంధీనగర్‌లోని ప్రభుత్వ క్వార్టర్స్‌కు వచ్చిన గంగాభవాని అక్కడే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.

# తెలంగాణలో హీటెక్కిస్తున్న బురద రాజకీయం..


మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈటల రాజేందర్ ఉన్నారు. వరద నష్టంపై పొంగులేటి కిషన్ రెడ్డికి వివరించారు.

**బీఆర్ఎస్ ఫైర్..**

కాగా.. వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు బీఆర్ఎస్ నేత బాల్క సుమన్. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. వరద బాధితులకు సహాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.తాము బీఆర్ఎస్‌లా కేంద్రానికి అబద్దాలు చెప్పలేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. విపత్తు వేళ ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి.. ప్రతిపక్ష పార్టీ వరదలపై రాజకీయం చేస్తుందని మండిపడ్డారు.

ప్రజాప్రతినిధుల తీరుపై వరద బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరద వెళ్లి వారం దాటినా కాల్వలను క్లీన్ చేయకుండా పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారని ఫైర్ అయ్యారు. తక్షణం చర్యలు చేపట్టాలంటూ రోడ్డెక్కి నిరసన తెలిపారు.

# భారీ వర్షానికి నీటిలో మునిగిన వరి పంట



నాగారం,నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 8 ) ఇటీవల కురిసిన భారీ వర్షానికి నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి నాగార్జున అనే రైతు రెండు ఎకరాల పొలం నీటిలో మునిగిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే అధికారులు గుర్తించి పంట నష్టపోయిన రైతుకి నష్ట పరిహారం చెల్లించాలని ఆ రైతు,గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పండుగలు ప్రకృతితో ముడి పడి ఉంటాయి..

- జనసేవ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు. బొడ్డుపల్లి యాకంబరం
- నగరంలో మట్టి గణపతులు పంపిణీ...




హనుమకొండ, సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్) వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకొని జనసేన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం హంటర్ రోడ్ లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. షణ్ముఖ ఎంటర్ ప్రైజెస్ సహకారంతో గత నాలుగు ఏళ్లుగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు. జనసేవ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డుపల్లి యాకాంబరం తెలిపారు. మన పండుగలన్ని ప్రకృతితో ముడి పడి ఉన్నాయని అందుకే వేడుకలు సహజ సిద్ధంగా నిర్వహించుకోవాలని అన్నారు. షణ్ముఖ ఎంటర్ ప్రైజెస్ సీఈఓ, డైరెక్టర్ లు వంగపల్లి వినయ్ సరిత లు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు నగరంలో నీటి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని తగ్గించడం కొరకు జనసేవ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్థులవ్వాలని అన్నారు. జనసేవ రూరల్ డెవలెప్మెంట్ సొసైటీ కన్వీనర్ రావుల నరేష్ మాట్లాడుతూ ప్రతీ పండుగలో ఒక విశిష్టత ఉందన్నారు. పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుపుతాయని అందుకే పండుగ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా చేసుకోవాలని తెలిపారు. రసాయనాలు నీటి కాలుష్యాన్ని కలుగజేస్తాయని. చెరువులు, కుంటలను కాలుష్యానికి గురి కాకుండా మట్టి వినాయకులనే ప్రతిష్టించుకోవాల్లన్నారు. అనంతరం 1000 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు గౌడ్ లకు సముచితస్థానం కల్పించాలి ..

## బుర్ర శ్రీనివాస్ గౌడ్



కాజీపేట్ సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్) రాష్ట్రంలోని అన్ని పార్టీలు గౌడులకు సముచితస్థానం కల్పించాలని, రాబోయే ఎన్నికల్లో గౌడులకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఆదివారం మడికొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ నాయకులు 64 కాంటెస్ట్ కార్పోరేటర్ బైరి లింగం మూర్తి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభను మడికొండ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు, మడికొండ గీతా పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బుర్ర రాజకుమార్ గౌడ్, మండల అధ్యక్షుడు మోడం రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరి లింగమూర్తి గౌడ్, సొసైటీ మాజీ కమిటీ మెంబర్ బుర్ర శ్రీధర్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పాటుపడి రాష్ట్ర పార్టీ అత్యున్నత స్థానమైన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ, టి పి సి సి ప్రెసిడెంట్ కు అభినందన తెలుపుతూ, ఈ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని పార్టీలు కూడా గౌడులకు రాబోయే ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించి సీట్లు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, నాయకులు కుర్ల మోహన్, వస్కుల శంకర్, మడికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్త గా ఉండాలి - ఎంపీడీవో ధార శ్రీనివాస్



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 8 ) ఈరోజు రేపు ఎల్లుండి వరుస గా మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటికి రాకూడదని ఎంపీడీవో ధారా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన లో వారు మాట్లాడుతూ నవరాత్రులు సందర్భంగా గణేష్ మండపాల వద్ద డీజే లు పెట్టవద్దని భక్తి భావంతో భజనలు దేవుని పాటలతో శాంతియుత వాతావరణం లో పూజలు చేసుకోవాలని,వర్షం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంది అలాగే ప్రమిదల వల్ల కూడా ఫైర్ ఏక్సిడెంట్ జరిగే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే నివారించుటకు ప్రతి మండపం దగ్గర బేకింగ్ సోడా 5 కిలోలు సిద్ధంగా ఉంచుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. గ్రామ ప్రజలు వర్షాలకు తడిచి అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్త వహించాలని,జిల్లాలో అధిక వర్షము ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో కాకుండా సురక్షితమైన ప్రాంతాలు,పక్కా గృహాలలో ఉండాలని, చెరువులు కాలువలు నిండుగా పొంగి పొర్లుతున్నందున జాలర్లు చేపలు పట్టడానికి వెళ్ళకూడదని, కాలువలు,వాగులలో పిల్లలు ఈత కొట్టడం మరియు ఆటాడుకోవడం చేయరాదు అని,తల్లిదండ్రులు పిల్లల విషయంలో చాలా జాగ్రత్త వహించాలని, అదేవిధంగా కరెంటు పోల్స్ ఇంటి గోడలు పచ్చిగా ఉన్న కరెంటు తగిలే అవకాశం ఉన్నది కావున వాటిని ముట్టుకోవద్దు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనారోగ్యంతో ఉన్నట్లయితే ప్రభుత్వ డాక్టర్లను, ఆసుపత్రిని సంప్రదించాలి, ఆహార పదార్థాలు వేడివేడిగా తినాలని,మంచినీరు వేడి చేసి చల్లార్చుకొని తాగాలని,ఇంటి పరిసర ప్రాంతాలని దోమలు నిలువ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, ఏమైనా అత్యవసరమైనచో వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శికి లేదా 6281492368 నెంబర్ కిఫోన్ చేసి తెలియజేయాలని మండల ప్రజలకు తెలియచేశారు.

# పి ఆర్ టి యు టిఎస్ మండల అధ్యక్షునిగా పాటి సుధీర్ రెడ్డి ఎంపిక



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 8 : తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన అధ్యక్షునిగా పాటి సుధీర్ రెడ్డిని నియామకం జరిపినట్లు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ సహకారంతో నియామకం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పిఆర్టియుటిఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన మండల కమిటీలో ప్రధాన కార్యదర్శిగా పోతరాజు చంద్రశేఖర్ అసోసియేట్ అధ్యక్షులుగా బాణాల సంతోష్ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎలిజబెత్, మహిళా కార్యదర్శిగా శ్రీదేవి కార్యదర్శిగా రఘుపతి లు నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా మండల పిఆర్టియు టీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు కడవెండి గ్రామంలో జరిగే శౌర్య యాత్ర సభను జయప్రదం చేయండి.

దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు సోమవారం కడవెండి గ్రామంలోని దొడ్డి కొమరయ్య స్మారక స్తూపం దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు షేక్ బందగి, కాచం కృష్ణమూర్తి స్థూపాల దగ్గర నివాళులర్పిస్తారు అనంతరం జరిగే శౌర్య యాత్ర సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలలో 35 మంది కళాకారులతో వీర తెలంగాణ నాటక కళారూపాలు ప్రదర్శనాలు ఉంటాయని. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు.

# వెహికల్ చెకింగ్ లో పాల్గొన్న ఎస్ఐ శ్రీకాంత్



ఘట్కేసర్ సెప్టెంబర్ 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఆర్ ఆర్ వద్ద ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది జనరల్ వెహికల్ చెక్ అప్ చేయడం జరిగింది. శ్రీకాంత్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వెహికల్ చెకింగ్ చేస్తున్నట్టుగా తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు జక్కా వెంకట్ రెడ్డి..



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25 డివిజన్ శ్రీ సాయిహిల్స్, శ్రీ సాయి ఎన్క్లేవ్ కాలనీలలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుణ్ణి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ,జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్దన్ రెడ్డి, జావీద్ ఖాన్, జోసెఫ్ రెడ్డి, రాజేష్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, మనోహర్ రెడ్డి, రమేష్ బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ , సత్యనారాయణ,కిరణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి,మధు, మోహన్ రెడ్డి, భాను,శ్రవణ్ , హరి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్లో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి పూజకు డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# ఆదిలాబాద్ సాత్నాల ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు..



నమస్తే హైదరాబాద్ : ఆదిలాబాద్, సెప్టెంబర్ 8: ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం (సెప్టెంబర్ 8) పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇక్కడి సాత్నాల ప్రాజెక్ట్ గేట్లను ఒక్కసారిగా అధికారులు తెరిచారు. దీంతో వరద నీరు ఉధృతంగా దిగువకు విడుదలైంది. ఈ విషయం తెలియని కొందరు రైతులు వదర నీటిలో చిక్కుకుపోయారు. రైతులతోపాటు పశువులు కూడా పదుల సంఖ్యలో వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆదిలాబాద్ జిల్లాలో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సాత్నాల ప్రాజెక్టు గేట్లను అధికారులు తెరవడంతో ఒక్కసారిగా వచ్చిన వరద నీరు పెండల్ వాడ వాగులో ఉప్పొంగింది. అయితే అప్పటి వరకూ వాగులో నీరు తక్కువగా ఉండటంతో అటుగా వెళ్తున్న కొందరు రైతులు కొట్టుకుపోయారు. నానాతిప్పలుపడి చివరికి ఎలాగోలా క్షేమంగా బయటపడ్డారు. రైతులతోపాటు అదే వాగులో కొన్ని పశువులు కూడా ఉన్నాయి. వరద దాటికి అవికూడా కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు విధుల నిర్వహణలో చూపే అసమర్థత, నిర్లక్ష్యం జనాల ప్రాణాల మీదకు తెచ్చిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గేట్లు ఎత్తే ముందస్తు కనీసం సమాచారం ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానం కూడా అధికారులకు లేకుండా పోయిందంటూ మండిపడుతున్నారు.

# దేవేందర్ నగర్ రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు


- ముఖ్య అతిధులుగా మేయర్,డీప్యూటి మేయర్,కార్పోరేటర్లు
- అన్నదాన కార్యక్రమంలో పాల్గోన్న ప్రజాప్రతినిధులు





మేడిపల్లి సెప్టెంబర్ 8(నమస్తే హైదరాబాద్): ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.గణపతి నవరాత్రులను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు మండపాలను సందర్శించారు.దేవేందర్ నగర్ కాలనీలోని రాక్ స్టార్ యూత్ ఉత్సవ కమిటీల సభ్యుల అహ్వానం మేరకు గణనాథుడికి ప్రత్యేక పూజలో నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డీప్యూటి మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,స్థానిక కార్పోరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్, దానగళ్ళ అనితా యాదగిరి లు పాల్గోని గణపతికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గోని భక్తులకు ప్రసాదాలను అందించారు.ఈ మేరకు మేయర్ మాట్లాడుతూ నవరాత్రులు భక్తి శ్రద్దలతో గణనాథుని సేవలో తరించాలని తెలిపారు.అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో అన్నదాత బోడ బాలరాజ్ దంపతులు,దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్,సంయుక్త కార్యదర్శి మరాటి మత్స్యగిరి,యూత్ కమిటీ సభ్యులు మైల్ల మల్లేష్,జోగు నరేష్,బండ రవి,రాజు, తుప్పతి నరేష్,దయ్యాల సాయి,దయ్యాల క్రాంతి,జోగు రమేష్,మరాటి యశ్వంత్, రేగు కుమారస్వామి,సాయి తేజ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా కాలినడకన తిరుపతికి వెళ్లిన మాజీ మంత్రి మల్లారెడ్డి



ఘట్కేసర్ ఆగస్టు 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, మాజీ మంత్రి ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా అలిపిరి నుండి తిరుపతికి కాలినడకన వెళ్లి మాజీ మంత్రితో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పుట్టినరోజు సందర్భంగా కాలినడకన తిరుపతికి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నామని, ఆ భగవంతుడు మల్లారెడ్డి కి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు కల్పించాలని ఆ భగవంతున్ని ప్రార్థించామని తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన డిప్యూటీ మేయర్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ గారిని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , పప్పుల అంజిరెడ్డి, తవిటి ప్రశాంత్ కుమార్ ముదిరాజ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గారిని కలిసిన పీర్జాదిగూడ వాసులు.



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ పెద్ద చెరువు చుట్టుపక్కల నివాసముంటున్న స్థానికులకు ఇటీవల మేడిపల్లి ఎమ్మార్వో కార్యాలయం నుంచి నోటీసులు ఇచ్చిన సందర్భంగా స్థానిక ప్రజలు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని నివాసముంటున్న తమకు ఈ విధంగా బఫర్ జోన్, ఎఫ్టిఎల్ పేరిట ఇల్లు ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటామని. ఈ విషయం పై మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గారి తో మాట్లాడుతామని తదుపరి కార్యాచరణ కూడా ప్రకటిస్తామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి , జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పవన్ రెడ్డి బండి శ్రీరాములు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## అలియా నటనపై డైరెక్టర్ నాగ్ అశ్విన్ కామెంట్స్..



బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ ప్రస్తుతం నటిస్తోన్న సినిమా 'జిగ్రా'. ఇప్పటికే ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో అలియాతోపాటు వేదాంగ్ రైనా సైతం మెయిన్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. డైరెక్టర్ వాసన్ బాల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ మూవీపై ఓ రేంజ్ ఎక్స్?పెక్టేషన్స్ క్రియేట్ చేశాయి. తాజాగా ఆదివారం విడుదలైన ఈ టీజర్ ఆకట్టుకుంటుంది. ఇందులో అలియా యాక్షన్ లుక్.. యాక్టింగ్ చూసి జనాలు ఆశ్చర్యపోతున్నారు. ఇన్నాళ్లు గ్లామర్ బ్యూటీగా కనిపించిన అలియా ఈ మూవీ టీజర్ లో మాత్రం యాక్షన్ సీన్స్ అదరగొట్టేసింది. వేదాంగ్ రైనాతో కలిసి పోటీ పడి మరి నటించిందంటున్నారు. ఈ క్రమంలో తాజాగా అలియా నటనపై డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. జిగ్రా మూవీ టీజర్ చూసిన నాగ్ అలియాను ఉద్దేశిస్తూ తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు.వాసన్ బాలా, అలియా భట్.. ఇద్దరు అద్భుతాలు చేశారు. ఇక ఈ సినిమా కోసం ఇంకా వెయిట్ చేయలేము" అంటూ తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేస్తూ అలియా యాక్టింగ్ పై ప్రశంసలు కురిపించారు. ఇక నాగ్ అశ్విన్ పోస్టుకు అలియా రియాక్ట్ అవుతూ దర్శకుడికి కృతజ్ఞతలు తెలియజేసింది. నాగ్ అశ్విన్‌తో పాటు హన్సల్ మెహత్, అర్జున్ కపూర్, శర్వరీ వాఘ్, అమర్ కౌశిక్, వివేక్ అగ్నిహోత్రి వంటి స్టార్స్ సైతం అలియా యాక్షన్ చిత్రం టీజర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. తన అన్నను కష్టాల నుంచి కాపాడేందుకు ఏదైనా చేయగలిగిన సోదరి కథ 'జిగ్రా'. టీజర్‌లో, అలియా భట్ తన సోదరుడు వేదంగ్ రైనాను విదేశీ జైలు నుండి విడిపించడానికి పోరాడుతున్నట్లు కనిపించింది. అంతేకాదు.. అదే వీడియోలో తన సోదరుడిని కాపాడుకునేందుకు శత్రువులతో భయంకరంగా పోరాటం చేసింది. సినిమా టీజర్ మొత్తం యాక్షన్, ఎమోషన్స్‌తో నిండిపోయి సంచలనం రేపుతోంది. అలాగే ఈ టీజర్ లో అలియా డైలాగ్స్ మాత్రం హైలెట్ అయ్యాయి. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన 'జిగ్రా' అక్టోబర్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రంలో అలియా, వేదాంగ్‌లతో పాటు ఆదిత్య నందా, మనోజ్ పహ్వా, రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## వీటిని గుర్తుపట్టారా? డయాబెటిస్‌ను 7 రోజుల్లో తరిమేసే అద్భుత గింజలివి..



నేటి జీవనశైలి కారణంగా వయసుతో సంబంధం లేకుండా పుట్టిన పసికందు నుంచి పండు ముసలి వరకు అందరికీ డయాబెటిస్, హార్ట్‌ఎటాక్ వంటి ఖరీదైన రోగాలు వస్తున్నాయి. ముఖ్యంగా డయాబెటిస్ సైలెంట్ కిల్లర్. ఒక్కసారి ఒంట్లోకి వచ్చిందంటే జీవితకాలం తిష్ట వేస్తుంది. అయితే 'మైల్డ్ షుగర్' అనీ, 'లైట్ షుగర్' అనీ తేడాలతో చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అసలు అలాంటివేమీ ఉండవని నిపుణులు అంటున్నారు. ఎవరైనా సరే, రక్తంలో గ్లూకోజు పరగడుపున 125 దాటినా, తిన్న తర్వాత 2 గంటలకు 200 దాటినా వారికి మధుమేహం వచ్చినట్టేనని గుర్తించాలి. ఒక్కసారి అలా కనబడినా సరే, మందులు మొదలు పెట్టాల్సిందే. దాన్ని ఆహారంతో తగ్గించేస్తామనీ, వ్యాయామ నియమాలతో దారిలోకి తెచ్చేస్తామనీ.. తప్పించుకుని తిరగటానికి వీల్లేదట. అలాగే తప్పనిసరిగా ఆహార అలవాట్లలో కూడా కొన్ని మార్పులు చేర్చుకోవాలి.వ్యాయామం నుంచి ఆరోగ్యకరమైన ఆహారం వరకు ప్రతిదానిలో కఠినమైన నియంత్రణ అవసరం. దానితో పాటు, కాకరకాయ రసం తాగడం, నేరేడు గింజలు తినడం వంటి అనేక రకాల ఇంటి చిట్కాలు కూడా కొందరు అనుసరిస్తుంటారు. వీటి మాదిరిగానే ఖర్జూర గింజలు కూడా మధుమేహ వ్యాధిగ్రస్తులకు బలేగా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అయితే, డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయితే ఖర్జూరాలు అస్సలు తినకూడదు. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కానీ ఖర్జూరం లోపల ఉండే గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఖర్జూరం విత్తనాలు కొన్ని ముఖ్యమైన పదార్థాలను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో ఉన్న గ్లూకోజ్‌ను శక్తిగా మార్చడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఖర్జూరంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ రుగ్మతల చికిత్సలో కూడా సహాయపడుతుంది. ఈ విత్తనాలు మంచి జీవక్రియను నిర్వహించడానికి కూడా మేలు చేస్తాయి. ఖర్జూరంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడతాయి. అయితే ఖర్జూర గింజలను ఎలా తినాలంటే కొన్ని నియమాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరం తిన్న తర్వాత విత్తనాలను బాగా కడగాలి. ఖర్జూరం గింజలకు అంటకుండా పూర్తిగా కడగాలి. తర్వాత విత్తనాలను కొన్ని రోజులు ఎండలో ఆరబెట్టాలి. ఎండు గింజలను తీసుకుని పాన్‌లో కాసేపు వేపాలి. ఇప్పుడు చల్లబరచడానికి కాసేపు పక్కన పెట్టాలి. చల్లారిన తర్వాత మిక్సీలో గ్రైండ్ చేసి గాలి చొరబడని డబ్బాలో పెట్టుకుని నిల్వ చేసుకోవచ్చు. ప్రతిరోజూ 1/2 టీస్పూన్ గోరువెచ్చని నీటిలో కలుపుకుని, ఆ నీటిని ఖాళీ కడుపుతో తాగాలి. ఇలా చేస్తే 7 రోజుల్లోనే మంచి ఫలితాలను చూస్తారు.

## పెట్టుబడికి పెద్ద భరోసా.. ఆ పథకంతో బోలెడు ప్రయోజనాలు




మ్యుచువల్ ఫండ్స్ కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. గతంలో బ్యాంకులు, పోస్టాఫీసులలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపేవారు. ఇప్పుడు వాటితో పాటు మ్యుచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు పెడుతున్నారు. వీటిలో అనేక రకాలు ఉన్నాయి. ప్రతినెలా కొంత మొత్తాన్ని ఇన్వెస్ చేసే సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) అందరికీ తెలిసిందే. అలాగే మన పెట్టుబడికి నష్టం లేకుండా ప్రతి నెలా నగదును ఉపసంహరించుకునే అవకాశం ఉన్న సిస్టమేటిక్ విత్ డ్రావెల్ ప్లాన్ (ఎస్ డబ్ల్యూపీ) కూడా అమల్లో ఉంది. ఉద్యోగ విరమణ తర్వాత ప్రతి నెలా నిర్ణీత ఆదాయం కోరుకునే వారికి చాలా ఉపయోగంగా ఉంటుందినెలవారీ ఆదాయం

పదవీ విరమణ సమయంలో నెలవారీ ఆదాయం కావాలనుకునేవారికి ఎస్ డబ్ల్యూపీలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. క్రమబద్ధమైన ఉపసంహరణ ప్రణాళికతో పొదుపు నుంచి స్థిరమైన నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, యాన్యుటీ ప్లాన్లకు పరిమితులు ఉంటాయి. అయితే ఎస్ డబ్ల్యూపీలు రిటర్న్‌మెంట్ ఆదాయాన్ని నిర్వహించడానికి అనువైన, విధానాలను చూపుతాయి. రిటర్న్‌లు, రిస్క్, నెలవారీ ఆదాయ అవసరాలపై ఆధారపడి మీ పెట్టుబడులను సర్దుబాటు చేసుకునే సౌలభ్యం కలుగుతుంది.

ఎస్ డబ్ల్యూపీ వల్ల ప్రయోజనాలు

స్థిర ఆదాయం కోసం ఎస్ డబ్ల్యూపీ అత్యంత వీలైన మార్గం. వివిధ విధానాలలో (నెలవారీ, త్రైమాసిక) నిర్ణీత మొత్తంలో డబ్బును ఉపసంహరించుకోవడానికి వీలుంటుంది. మీ జీవన వ్యయాలకు ఆదాయం అవసరమయ్యే విశ్రాంత ఉద్యోగులు ప్రయోజనం చేకూరుతుంది. పెన్షన్ మాదిరిగానే ఎస్ డబ్ల్యూపీ కూడా మీకు ఆదాయం విషయంలో మనశ్శాంతిని కలిగిస్తుంది. ఆర్థిక ఒత్తిడిని తగ్గిస్తుంది,


పదవీ విరమణ సమయంలో కూడా ఆర్థిక క్రమశిక్షణకు దోహదపడుతుంది. అవసరమైన దానికంటే ఎక్కువ ఉపసంహరించుకోకుండా ఉండేలా చూస్తుంది, మీ ఆర్థిక వ్యవహారాలను మెరుగ్గా నిర్వహించడంలో మీకు సహాయం చేస్తుంది.

ఎస్ డబ్ల్యూపీలో మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే మీ మూలధనాన్ని నిలుపుకోవడంలో సహాయపడుతుంది. ఇవి మీకు ఆదాయాన్ని అందిస్తూనే మీ మూలధనాన్ని సంరక్షిస్తుంది. మీ పెట్టుబడిలో కొంత భాగాన్ని మాత్రమే ఉపసంహరించుకుంటున్నందున, మిగిలిన మొత్తం వృద్ధి చెందుతూనే ఉంటుంది.

ప్రతి సంవత్సరం ఆదాయం పెరిగేలా సరైన ఉపసంహరణ రేటును నిర్ణయించుకోవాలి. ఆ సమయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. పెట్టుబడిపై మితమైన రాబడిని అంచనా వేయడం చాలా అవసరం.

మీరు సురక్షితమైన పెట్టుబడి కోసం వెళ్లి 6 శాతంవార్షిక రాబడిని పొందుతున్నారనుకోండి. మీకు పదవీ విరమణ సమయంలో నెలవారీ రూ. 25 వేలు రావాలంటే రూ. 70 లక్షల కార్పస్ అవసరం. ఇది ప్రతి సంవత్సరం 3 శాతం చొప్పున పెరుగుతుంది. 8 శాతం వార్షిక రాబడితో రూ. 51 లక్షలు, 10 శాతం వార్షిక రాబడిపై రూ. 41 లక్షలు, 12 శాతం వార్షిక రాబడిపై రూ. 34 లక్షలు అవసరమవుతాయి.

## టీ20 బుల్డోజర్‌లను గెంటేస్తున్న ఆర్సీబీ..




ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్ 2025) సీజన్ 18 మెగా వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు కీ ప్లేయర్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్‌లను వేలానికి ముందుగా రిలీజ్ చేయనున్నట్టు సమాచారం. దీంతో ఆర్సీబీలో ఇక 'కే..జీ..ఎఫ్' శకం ముగిసినట్టే అని బెంగళూరు ఫ్యాన్స్ అంటున్నారు. ఐపీఎల్ 2023లో ఈ కేజీఎఫ్ జోడి చాలాసార్లు జట్టును ఆదుకున్న విషయం విదితమే. ఇక రానున్న రోజుల్లో ఆర్సీబీ కొత్త కెప్టెన్ ఎవరన్నది తేలాల్సి ఉంది. 2022 మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ ఫాఫ్ డుప్లెసిస్‌ను దక్కించుకుంది. ఇక అనంతరం అతడ్ని జట్టుకు కెప్టెన్‌గా నియమించింది. ఆర్సీబీ తరఫున 45 మ్యాచ్‌లు ఆడిన డుప్లెసిస్ 15 అర్ధసెంచరీలతో మొత్తం 1636 పరుగులు చేశాడు.మరోవైపు డుప్లెసిస్‌ని ఆర్సీబీ వదులుకోవడానికి ప్రధాన కారణంగా అతడి ఏజ్ అని కొందరు ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే 40 ఏళ్లు దాటడంతోనే.. అతడి ఫామ్, గాయాల బెడద లాంటి విషయాలను పరిగణనలోకి తీసుకుని ఫాఫ్‌ను తప్పిస్తున్నారని టాక్.ఇక గ్లెన్ మాక్స్‌వెల్‌ను వదులుకోవాలనే నిర్ణయం వెనుక ప్రధాన కారణం గత సీజన్‌లోని అతడి ప్రదర్శన. ఐపీఎల్ 2024లో 10 మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ చేసిన మ్యాక్సీ 5.78 సగటుతో 52 పరుగులు మాత్రమే చేశాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..